క్లుప్తంగా

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకాశ్



హసన్‌పర్తి: కాంగ్రెస్ ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా హసన్‌పర్తి మండలం ఎల్లాపురానికి చెందిన ఎర్ర ప్రకాశ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రకటించారు. కాగా, తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, మాజీ అధ్యక్షుడు బాషబోయిన కుమారస్వామి, రేణుకుంట్ల దుర్గాప్రసాద్‌కు ప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ వరంగల్ తూర్పు కోఆర్డినేటర్‌గా అయూబ్



కాశిబుగ్గ: కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా మహ్మద్ అయూబ్‌ను నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానన్నారు.

దసరా వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానం



కరీమాబాద్: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను దసరా ఉత్సవ కమిటీ బాధ్యులు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దసరా పండుగను పురస్కరించుకుని ఉర్సు రంగలీల మైదానంలో సోమవారం సాయంత్రం జరగనున్న రావణ వధ కార్యక్రమానికి హాజరు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నాగపురి సంజయ్‌బాబు, మేడిది మధుసూదన్, వొడ్నాల నరేందర్, వంగరి కోటేశ్వర్, శ్రీనివాస్ కోరారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలి



కాజీపేట: ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని కోరుతూ కాజీపేట 62వ డివిజన్‌లోని పలు కాలనీల్లో శనివారం విస్తృత ప్రచారం చేశారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌తోనే దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాజేందర్ చెప్పారు.

పశ్చిమ టికెట్ 'జంగా'కే ఇవ్వాలి



కాజీపేట అర్బన్: పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డికే కేటాయించాలని సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హంటర్‌రోడ్డులోని పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను కష్టకాలంలో ఆదుకుంటూ అండగా ఉంటున్న రాఘవరెడ్డి.. టికెట్‌కు అన్ని విధాలా అర్హుడని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, నాయకులు సాగర్, కోటి, విజయ్‌కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.

వ్యయాన్ని అదుపు చేయాలి

హన్మకొండ: రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికల్లో ఖర్చు, డబ్బు ప్రభావాన్ని అదుపు చేయాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కోరారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు. హనుమకొండలో ఆ లేఖను శనివారం విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు శాసనసభ స్థానానికి పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోటీ చేసే ప్రతి అభ్యర్థి నామినేషన్‌తో పాటు కొత్త బ్యాంక్ అకౌంట్‌లో ఖర్చు చేయాలనుకుంటున్న డబ్బును డిపాజిట్ చేసి ఆ మొత్తం నుంచే వివిధ కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టేలా, అభ్యర్థి చేసిన ఖర్చును ప్రతిరోజు ఎన్నికల అథారిటీకి సమర్పించే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఒక్కో అభ్యర్థి రూ.20 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఖర్చుపెట్టడానికి సిద్ధపడుతున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నిబంధనలను అమలు చేసి, మరింత నిఘా పెంచాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు



హన్మకొండ: ఏకరూప దుస్తులతో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మతో ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి, మహిళలు



వరంగల్: ఓసిటీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హన్మకొండ: వేడుకల్లో భాగంగా వెన్నముద్దల బతుకమ్మను పురస్కరించుకుని నగర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను శనివారం వైభవంగా జరుపుకున్నారు. హనుమకొండ గాంధీనగర్‌లో బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. గాంధీనగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఏకరూప దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

బొల్లికుంటలో..

మామునూరు: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించే తెలుగింటి ఆడబిడ్డే బతుకమ్మ అని పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటలో స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు, ఏఎంసీ డైరెక్టర్ తుమ్మ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, ఎంపీ సతీమణి జయవాణి ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పసునూరి స్వర్ణలత, వీరమ్మ, సోల్తి రామస్వామి, ప్రసాద్, హెమన్‌రెడ్డి, వీరారెడ్డి, యూత్ అధ్యక్షుడు సోల్తి నరేందర్, శ్రీకాంత్, యాకూబ్, టోనీ పాల్గొన్నారు.

ఓసిటీలో..

వరంగల్: కాశిబుగ్గ ఓసిటీలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ప్రదీప్‌రావు సతీమణి రేణుక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హాజరై ఆడిపాడారు.

రిలీఫ్ ఆస్పత్రిలో..

హసన్‌పర్తి: రిలీఫ్ ఆస్పత్రిలో బతుకమ్మ సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు.

సంరక్ష ఆస్పత్రిలో..

కాశిబుగ్గ: వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో బతుకమ్మ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ మాధవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. సిబ్బంది వైష్ణవి, సరితశ్రీ, విద్యాధరి, కల్యాణి, గౌతమి, శైలజ, జ్యోతి, భారతి, అక్షయ, రాజేశ్వరి, ప్రియదర్శిని, ఉమాదేవి, చందన, రజిత, సుజాత, రమ పాల్గొన్నారు.

సుమతిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం అన్నాసాగరం శివారు ఎస్సార్ యూనివర్సిటీ ప్రాంగణంలోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలను తయారు చేసి వాటిని మైదానంలో ఒకచోట ఉంచి వాటి చుట్టూ తిరుగుతూ ఆటలాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ మహేందర్, డాక్టర్ సుదర్శన్, ఏఓ వేణుగోపాలస్వామి పాల్గొన్నారు.

జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో..



మడికొండ అంబేద్కర్ విగ్రహం వద్ద..

మడికొండ: జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మడికొండ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రకృతి ఆధారంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాసమల్ల దీన, రాజమణి, కోరపల్లి జ్యోతి, రజిత, లక్ష్మి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కాజీపేట మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి, మాలోతు శంకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



హసన్‌పర్తి: రిలీఫ్ ఆస్పత్రిలో బతుకమ్మ సంబురాలు



కాశిబుగ్గ: బతుకమ్మలతో సంరక్ష ఆస్పత్రి సిబ్బంది



హసన్‌పర్తి: బతుకమ్మలతో విద్యార్థినులు, అధ్యాపకులు

సద్దులకు ముస్తాబైన కోట



ఖిలా వరంగల్: సద్దుల బతుకమ్మకు ఖిలావరంగల్ మెట్టు దర్వాజ బతుకమ్మ ఆట స్థలం ముస్తాబైంది. త్రికోటతోపాటు విలీన గ్రామాల పరిధి ఆయా బతుకమ్మ ఆట స్థలాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలకు నగరపాలక, కుడా, ఆర్‌అండ్‌బీ అధికారులు, ఉత్సవ కమిటీల బాధ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మెట్టు దర్వాజ రాణిరుద్రమదేవి బతుకమ్మ ఆట స్థలంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్, మధ్యకోట బతుకమ్మ ఆట స్థలాన్ని అధ్యక్షుడు బైరబోయిన దామోదర్, తూర్పుకోటలో బోగి సురేశ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

కరీమాబాద్ : వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో 2023 – 24వ సంవత్సరానికి 199 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాకు 50 లక్షల గన్నీ బ్యాగుల అవసరం ఉంటుందని, 2,715 టార్పాలిన్లు, 177 ప్యాడీ క్లీనర్లు, 189 తేమ కొలిచే యంత్రాలు, 364 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సమావేశంలో టీఎస్‌సీఎస్ఎల్‌సీ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, వ్యవసాయశాఖాధికారి ఉషాదయాళ్, పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, మార్కెటింగ్ మేనేజర్ మహేష్‌కుమార్, డీఆర్‌డీఓ సంపత్‌రావు, డీసీపీ రవీందర్, లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్‌కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి, ఎఫ్‌సీఐ మేనేజర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రావణ వధ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

కరీమాబాద్: దసరా పండుగను పురస్కరించుకుని రంగశాయిపేట మహంకాళి గుడి ఆవరణలో రావణ వధ కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహిస్తామని దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ అన్నారు. రంగశాయిపేట మహంకాళి ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగశాయిపేట సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా మహంకాళి ఆవరణకు చేరుకుని రాత్రి 7.30 గంటలకు రావణ వధ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంత్రి దయాకర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నరేందర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు సారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల జిల్లా సీనియర్ జడ్జి కంచ ప్రసాద్‌తోపాటు కార్పొరేటర్లు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో కరుణాకర్, భాస్కర్, రామమూర్తి, లక్ష్మయ్య, దర్శనం, అశోక్, రామకృష్ణ, ప్రసాద్, చంద్రమౌళి, రాజేశ్వర్‌రావు, రాజశేఖర్, శ్రీధర్, మనోహర్, రమేష్, వీరేశం, భిక్షపతి, శ్రీనివాస్, అశోక్, నవీన్‌కుమార్, వేణు, రఘు, వెంకటేశ్వర్లు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

జమ్మిపూజను ఘనంగా నిర్వహిస్తాం



మాట్లాడుతున్న అచ్చ వినోద్‌కుమార్

ఖిలా వరంగల్: దసరా ఉత్సవాల సందర్భంగా వరంగల్ విద్యానగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో జమ్మి పూజ, పురవీధుల్లో దుర్గామాత పల్లకీ సేవా కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు అచ్చ వినోద్‌కుమార్ తెలిపారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డు విద్యానగర్ కాలనీలో ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి దుర్గామాత జెండాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5.30గంటలకు విద్యానగర్‌లో వేద పండితులు శివప్రసాద్ శర్మ.. షమీ (జమ్మి) పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. షమీ అనంతరం పురవీధుల్లో దుర్గామాత పల్లకీ సేవను చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అచ్చ వివేక్‌కుమార్, సాంబయ్య, నాగరాజు, గుడికందుల క్రాంతి, పులిచేరి కన్నా, ఎలందర్‌రెడ్డి, పానుగంటి జక్కన్న, శ్రీనివాస్, రవి, చందర్, కిరణ్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి



అభివాదం చేస్తున్న సంఘం నాయకులు

కాశిబుగ్గ: రాజకీయ పార్టీలకు అతీతంగా నవంబర్ 5న హైదరాబాద్‌లో జరగనున్న ఎరుకల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం కాశిబుగ్గలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎరుకల సమాజాన్ని ఏ పార్టీ గుర్తించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ రూ.60 కోట్ల నిధులు కేటాయించారని గుర్తుచేశారు. సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం సభ్యులు ఓని భాస్కర్, లోకిని సమ్మయ్య, పల్లకొండ ప్రభాకర్, ఓని సదానందం, మానుపాటి రమేష్, కుతాడి శ్రీనివాస్, మల్లేశం, రాజలింగం, కుమారస్వామి, కేతిరి రాజు, మల్లయ్య, రంజిత్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై వేటు

- ఫిర్యాదు మేరకు బ్లాక్ లిస్ట్‌లో..
- నిబంధనలకు విరుద్ధంగా గంటూరుపల్లి, నాగారం కేంద్రాల నిర్వహణ?



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలంలో ఇందిరా క్రాంతి పథకం కింద నిర్వహిస్తున్న రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారులు వేటు వేశారు. ఆ రెండు కేంద్రాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ఫిర్యాదు అందడంతో రద్దు చేసినట్లు సమాచారం. గంటూరుపల్లితో పాటు నాగారం కొనుగోలు కేంద్రాలను ఈఏడాది నిర్వహించే జాబితా నుంచి తొలగించారు.

నిబంధనలకు విరుద్ధంగా ఆ రెండు కేంద్రాలు

ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో ఐదు కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఉంది. అవి పెంబర్తి, జయగిరి, మడిపల్లి, గంటూరుపల్లి, నాగారం. వాటిలో గంటూరుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని నాలుగు నెలల క్రితం ఫిర్యాదు అందింది. దీంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించారు. అలాగే, నాగారం కొనుగోలు కేంద్రంలో అక్రమాలు జరుగుతున్నాయని రైతులు నేరుగా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో అప్పటి అదనపు సంధ్యారాణి నివేదికను కోరారు. ప్రస్తుతం ఈరెండు కొనుగోలు కేంద్రాలను రద్దు చేశారు. ఈఏడాది నిర్వహణకు అధికారులు ఇంకా అనుమతి ఇవ్వలేదు.

సుబేదారి పీఎస్ పరిధిలో మద్యం పట్టివేత

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్న బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వడ్డెపల్లికి చెందిన పల్లె ఉదయ్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.7,680 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే, తాళ్లపల్లి సతీష్ ఇంట్లో మరో రూ.5,910 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, ఎస్సై శరత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహన తనిఖీలు ముమ్మరం



వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

కాజీపేట: కాజీపేట పట్టణంలో వాహనాల తనిఖీలను ఎన్నికల అధికారులు ముమ్మరం చేశారు. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లలో నగదును రవాణా చేస్తున్నట్లుగా అందిన సమాచారం మేరకు అధికారులు వాహన తనిఖీలను శనివారం విస్తృతంగా చేపట్టారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ ఎల్.రమేష్, తహసీల్దార్ బావుసింగ్‌తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

వరంగల్: వరంగల్ రామలింగేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్ అప్పరాజు రాజు మాట్లాడుతూ నగరంలోని ప్రముఖ ఔషధ రిటైల్ ఏ టు జెడ్ మంతెన అనురాధ – రమేష్ కుమారుడు నిఖిల్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన రమేష్, నిఖిల్, చిట్టిమళ్ల సురేష్, కటకం రాము, పప్పుల మంజుల, బిట్ల శేఖర్, గంగిశెట్టి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న అమ్మవారు



శాంభవిమాతగా రాజరాజేశ్వరి దేవి



ఎక్సైజ్ కాలనీలోని వేంకటేశ్వరాలయంలో..



ఖిలా వరంగల్: లలితాదేవికి సామూహికంగా కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

హన్మకొండ కల్చరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవి ఆలయంలో అర్చకుడు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని శనివారం శాంభవిమాతగా అలంకరించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

వేంకటేశ్వరాలయంలో..

హనుమకొండ ఎక్సైజ్‌కాలనీలోని వేంకటేశ్వరాలయంలో అర్చకుడు అనంత శేషరాజన్ ఆధ్వర్యంలో పద్మావతి అమ్మవారిని విజయలక్ష్మి దేవిగా అలంకరించి పూజలు చేశారు.

కనకదుర్గా మాత ఆలయంలో..

కాశిబుగ్గ: వరంగల్ దయానందకాలనీ కనకదుర్గా మాత దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు శనివారం కనకదుర్గా మాతను కాలరాత్రి మాతగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు మహా అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి సురేష్‌కుమార్, సభ్యులు పప్పు వేణు, జంగం ప్రభాకర్, గూడ శారద, దేవసాని కీర్తి, ఉమ, సురేందర్, జగన్నాథచారి, రాజకుమార్, అర్చకుడు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ: కనకదుర్గ ఆలయంలో అన్నదానం

రామాలయంలో..

ఖిలా వరంగల్: ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర్లు చార్యులు ఆధ్వర్యంలో వరంగల్ శివనగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని లలితాదేవి అమ్మవారికి శనివారం కుంకుమ పూజ నిర్వహించారు. లలితాదేవి అమ్మవారు లలితా త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సామూహిక కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి రావికంటి అశోక్, శ్రీరాం రాజేష్, విమల, శ్రీదేవి, మంచాల నాగమణి, త్రివేణి, విజయ, సోమవందన, రాధిక పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



హన్మకొండ: దుర్గామాతకు పూజ చేస్తున్న సీఎండీ గోపాల్ రావు, డైరెక్టర్లు



హసన్‌పర్తి: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్, తదితరులు

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్ రావు, డైరెక్టర్లు వెంకటేశ్వర్ రావు, గణపతి, సంధ్యారాణి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి.. దుర్గామాతకు పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం సీఎండీ, డైరెక్టర్లు, అధికారులను అర్చకులు వేణుగోపాల స్వామి, శ్రీవాత్సవ చార్యులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.

ముచ్చర్లలో అమ్మవారికి పూజలు

హసన్‌పర్తి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఒకటవ డివిజన్ ముచ్చర్లలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, రాజేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డీవైఎఫ్ఐ క్రికెట్ టోర్నమెంట్



బహుమతులు ప్రదానం చేస్తున్న అతిథులు

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న డీవైఎఫ్ఐ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. సమావేశంలో సుబేదారి ఎస్సై రవికిరణ్, అభిజ్ఞా చైర్మన్ కోలా ప్రతాప్‌గౌడ్, వడుప్సా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాదాల సతీష్‌కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల చక్రపాణి పాల్గొని విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్, కార్యదర్శి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచెందర్, సహాయ కార్యదర్శి మంద సురేష్, బాధ్యులు లక్ష్మణ్, ఓర్సు చిరంజీవి, శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)